విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

లోక్ అదాలత్‌లో 38 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-గణపవరం: గణపవరం పోలీస్‌స్టేషన్ సంబంధించి తాడేపల్లిగూడెం కోర్టులో మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. గణపవరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించి 38 వివిధ కేసులు రాజీ పడి పరిష్కారం చేసుకున్నట్లు గణపవరం ఎస్‌ఐ వేముల వెంకటేశ్వరరావు తెలిపారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర-కుక్కునూరు: ప్రతిపక్షాలను అణచివేతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోనం.1ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కెందుకు జనవరి 2న రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం.1ను సవాల్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హైకోర్టులో పిల్ వేశారన్నారు. దీనిపై హైకోర్టు స్పందించి జీఓను కొట్టివేయడం హర్షణీయమని పేర్కొన్నారు. సీపీఐ నాయకులు కొన్నె లక్ష్మయ్య, వర్మా శ్యామల,వరకా నరసింహారావు, సోడె నాగేష్ పాల్గొన్నారు.

తల్లే ప్రత్యక్ష దైవం

విశాలాంధ్ర-భీమడోలు: తల్లిని మించిన దైవం లేదని మానవతా సేవా సంస్థ మండల కన్వీనర్ గుల్ల నూకరాజు అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా భీమడోలు శాఖా గ్రంథాలయం ఆదివారం ఇంటర్నేషనల్ మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ చేసిన టీచరు, మానవతా శాఖా చైర్మన్‌గా ఉత్తమ సేవలు అందిస్తున్న నూకరాజును దుస్సాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా చిన్నారులతో నీతి కథలను చదివించి వాటి సమీక్షలను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ రాయించారు. అనంతరం లైబ్రరీ చున్నారులకు కేరమ్స్, చెస్ బోర్డ్స్, ఇతర ఆట వస్తువులను నూకరాజు అందించారు. చిన్నారులు పలు క్రీడలు ఆడించారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ రుషి, గ్రంథపాలకుడు కె. శ్రీనివాస్, సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు చందు, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధ్వర్యంలో పాదయాత్ర

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొయ్యలగూడెంలో సోమవారం నందమూరి తారక రామారావు విగ్రహం నుంచి దిప్పకాయలపాడు గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్టు టీడీపీ మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని, నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు హాజరవుతున్నారని, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, పట్టణ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యులు నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు పాల్గొనాలని నరేష్ తెలిపారు.

నేడు కలెక్టరేట్ వద్ద ఆందోళన

విశాలాంధ్ర-తణుకు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పరిరక్షించాలని కోరుతూ సోమవారం కలెక్టరెట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ రంగ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వీధుల పాలయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమానికి భవననిర్మాణ కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

పఠనంతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: గ్రంథాలయంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడం వలన తమ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని ఏవిఆర్‌ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏవి సీతారామరాజు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 7వ రోజుకు చేరుకోవడంతో, ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు ఏ వి సీతారామరాజు జనరల్ మోటివేషన్ క్లాస్‌ను నిర్వహించి విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. చదువుతోపాటు, ఆట, పాటలు కూడా నేర్చుకోవాలని, ముఖ్యంగా చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా పాఠాలు నేర్పించే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యు.రాముడు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సంఘీభావ యాత్రలు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చేపట్టిన యువగళం పాదయాత్ర 100 పూర్తి చేసుకున్న నేపథ్యంలో సోమవారం టిడిపి శ్రేణులు సంఘీభావ పాదయాత్ర చేపడుతున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు సోమవారం ఉదయం టిడిపి శ్రేణులతో కలిసి గ్రామంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం నుండి నూజివీడు పట్టణం వరకు సంఘీభావ పాదయాత్ర చేపట్టనున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సాయంత్రం గం.4లకు నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుండి అన్నవరం వరకు పాదయాత్ర చేపట్టనున్నారు.

ఘనంగా ఆంజనేయ జయంతి



విశాలాంధ్ర-టి నరసాపురం: టినరసాపురం పంచాయతీలోని కృష్ణాపురంలో బంజారా భజరంగ్ భేరీ కమిటీ ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు తీన్మార్ డప్పులతో ఊరేగింపుగా భారీ ర్యాలీతో ప్రతి ఇంటికి వెళ్లి హనుమాన్ జెండా అందజేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కె జగ్గవరం సొసైటీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి మధు ముఖ్యఅతిథిగా వచ్చారు. భూక్యా వేణుగోపాల్ , దరువాతు బంగారు బాబు, భూక్యా శ్రీనివాస్, భూక్యా రాంబాబు భూక్యారమేష్, హేసవత్ వెంకటేశ్వర రావు, క్యారాజా, భూక్యా సత్తిబాబు, దరువాతు సాకేత్, భూక్యా సురేష్, భూక్యా సునీల్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పూజించాలి

విశాలాంధ్ర-గణపవరం: భక్తిశ్రద్ధలతో ప్రజలు ఆంజనేయస్వామిని పూజించాలని ఆయన కరుణ కటాక్షం కలుగుతుందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)అన్నారు. ఆదివారం గణపవరం మండలం,జల్లి కొమ్మర గ్రామంలో ఘనంగా అంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామ సర్పంచ్ కురెళ్ళ వెంకటరత్నం, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ దండు రాము ,కురెళ్ళ త్రిమూర్తులు ,గ్రామ ప్రజలు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో అబ్బురపరుస్తున్న మంచు

మండువేసవిలో భానుగు భగభగమంటున్నాడు. దీంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంకాల సమయంలో ఉక్కపోతతో ప్రజలు నిద్ర పట్టక అల్లాడిపోతున్నారు. ఇదే తరుణంలో ఊరటనిచ్చేలా ఉదయం మంచు తెరలు కమ్ముకుంటుండంతో ప్రజలు ఒకింత ఊరాటం చెందారు.
- భీమవరంటౌన్-విశాలాంధ్ర

రాము జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: బండి

విశాలాంధ్ర-ఏలూరు: విశాలాంధ్ర రాము నిరాడంబర జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు కార్యకర్తలు మతసామరస్యం, దేశ సమైక్యత కోసం, లౌకికవాద పరిరక్షణకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలోని తిలక్ నగర్ లో కమ్యూనిస్టు సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, శతాధిక వృద్ధులు తాన్న రామారావు (విశాలాంధ్ర రాము) సంస్మరణ సభ ఏలూరు చైతన్య వేదిక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పిఎస్ చందు అధ్యక్షతన జరిగింది. రాము చిత్రపటానికి బండి వెంకటేశ్వరరావు పుష్పమాల వేసి నివాళులర్పించారు.సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, న్యాయవాది పిపి శాస్త్రి, రిటైర్డ్ జడ్జి ఆడబాల లక్ష్మి, పిఎస్ చందు, సీనియర్ న్యాయవాది వాకాడ రాజారావు, బట్టా మాణిక్యాలరావు, యర్రా వెంకటేశ్వర్లు, బళ్ళ కనకదుర్గారావు, ఎస్ గిరి, బి శంకర్, ఏఐటి యుసి నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, శిరికి రమణ, కుటుంబ సభ్యులు ఉదయని, రాహుల్ ఉదయ్, కిరణ్, రాము సతీమణి రాములమ్మ, తదితరులు రాము చిత్రపటం వద్ద పుష్పాలు నుంచి నివాళులర్పించారు. సమావేశం నిమిషం మౌనం పాటించి సంతాపం తెలిపింది. సంస్కరణ సభలో బండి వెంకటేశ్వరావు మాట్లాడుతూ తాన్న రామారావు ఆశించిన సమ సమాజం, కులరహిత మత రహిత సమాజం గానీ దేశంలో రాష్ట్రంలో ఏర్పడలేదని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిస్టుగా 8 దశాబ్దాల పాటు ఏ మార్పు కోసం ఆయన ప్రాధేయపడ్డారో అటువంటి మార్పు దేశంలో రాష్ట్రంలో రాలేదని ఆయన తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత సామరస్యానికి, లౌకికవాదనికి, ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించే విధానాలు అవలంబిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల అనుకూల విధానాలు అవలంబించే పార్టీలను ఎన్నుకునేలా ప్రజలు ప్రయత్నించాలని కోరారు. సంస్కరణ సభలో టి రామారావు జీవిత సంగ్రహాన్ని న్యాయవాది పి పీ శాస్త్రి వివరించారు. సభలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరు హేమశంకర్ మాట్లాడుతూ సిపిఐ నిర్మాణానికి రామారావు జీవిత విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సభలో పిఎస్ చందు వాకాడ రాజారావు, అడబాల లక్ష్మి, తదితరులు మాట్లాడారు. ఏపి ప్రజానాట్య మండలి కళాకారుడు తమ్మ విశ్వేశ్వరరావు విప్లవ గేయాలు పాడారు.

మోదీ వ్యతిరేక విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మన్న కుంటలో సీపీఐ నాయకులతో శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మద్దాల దుర్గారావు, వేల్పుల సుబ్బలక్ష్మి, చొక్కా బాలస్వామి, ధగని వెంకటేశ్వరావు, ఆలీసమ్మ, వెంకటేశు, పెద్దులు, అంకాలయ్య పాల్గొన్నారు.

ఆ జ్ఞాపకాలు తీపి గుర్తులు: కారుమూరి

విశాలాంధ్ర-తణుకు: దువ్వ ప్రభుత్వ స్కూలు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ప్రభుత్వ స్కూల్ నందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఎలాంటి కల్మషం లేని బాల్యం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. చిన్నతనంలో అంతా కలిసి మెలసి హాయిగా గడుపుతూ స్కూల్ లో చదువుకునే రోజులు , చిలిపి తనంతో చేసిన చేష్టలు గుర్తుకు వస్తే..ఆ అనుభూతే వేరని మంత్రి కారుమూరి అన్నారు. అనంతరం గురువులకు మంత్రి నగదు బహుమతి ఇచ్చారు. ఉపాధ్యాయని, ఉపాధ్యాయులను శాలువా కప్పి సత్కరించారు. మంత్రి వెంట దువ్వ సర్పంచ్ అడ్డా సూర్యనారాయణ మూర్తి (బాబు) పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తెలుగు రైతు కమిటీ కార్యదర్శిగా వెంకన్నబాబు

విశాలాంధ్ర-లింగపాలెం: టీడీపీ తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా చింతలపూడి నియోజకవర్గం అన్నపనేనివారిగూడెంకు చెందిన ఓబిళ్ళనేని వెంకన్నబాబును అధిష్టానం నియమించింది. పార్టీకి ఈయన చేస్తున్న సేవలను పార్టీ అధిష్టానం గుర్తింపునిచ్చింది. లింగపాలెం మండలంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో మండల పరిధిలో అన్నపనేనివారిగూడెం ఎంపిటిసి స్థానం తెలుగుదేశం గెలుచుకుంది. ఒకే స్థానంలో సాధించిన విజయంలో వెంకన్నబాబు కీలకంగా వ్యవహరించటాన్ని పార్టీ అధిష్టానం గుర్తించింది. రైతు కమిటీ కార్యదర్శిగా నియమితులైన ఈయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతానని అన్నారు. తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థులు అపూర్వ కలయిక

విశాలాంధ్ర-కలిదిండి: ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ పరుపు విద్యార్థులు పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయికతో ఆహ్లాదంగా ఆనందంగా గడిపిన వైనం. ఆదివారం మండలంలోని కోరుకొల్లు గ్రామంలో క్రాంతి హైస్కూల్ నందు 11 ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉంటూ ఈ అపూర్వ కలయికతో ఒకటయ్యారు. తమ చిన్న నాటి స్నేహితులను కలుసుకు ఆనందముగా గడిపారు. తమకు విద్య నేర్పిన గురువులకు పాదాభివందనం చేసుకుని చేసి పూలమాలలు వేసి కప్పి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూర్వపు విద్యార్థులతో పాటు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-కాళ్ళ: సీఎం జగన్ ఆశీ స్సులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్షత్రి య వెల్ఫేర్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించడం చాలా సంతోషంగా ఉందని, ఈ బాధ్యతను సమర్ధవం తంగా నిర్వర్తిస్తానని పాతపాటి వాసు తెలియజేశారు. మండలంలోని జక్కరం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు అకాల మరణంతో వారి పెద్ద కుమారుడు వాసును ఈ పదవిలో నియమించారు. ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహారాజు, వైసీపీ నాయకులు గాదిరాజు సుబ్బరాజు, రాష్ట్ర సంచారజాతుల చైర్మన్ పెంద్ర వీరన్న, రాష్ట్రంలోని పలు క్షత్రియ సంఘ సేవా సమితుల అధ్యక్షులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 816కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-భీమవరం: స్థానిక కోర్ట్ లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 816 కేసులో పరిష్కరించినట్లు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 3వ అదనపు జిల్లా జడ్జి పి. సత్యాదేవి తెలిపారు. భీమవరం మండల న్యాయసేవాధికార ఆద్వర్యంలో కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సందర్భముగా నిర్వహించిన సమావేశంలో కక్షిదారులు పంతానికి పోకుండా రాజీ చేసుకోవడం ద్వారా సమయం వృదాకాదు. కక్షిదారులు, న్యాయవాదులు సహకరిస్తేనే త్వరితగతిన న్యాయం జరుగుతుందన్నారు. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు. ఈ అదాలత్ లో మొత్తం రూ.1 కోటీ 78లక్షల76 వేల 98లకు అవార్డులను జారీ చేసినారు. న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి బి. అప్పల స్వామి, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి ఎ.పవన్ కుమార్, 1వ అ. జూ. సివిల్ జడ్జి జి.సురేష్ బాబు 2వ అ. జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1%ర్% క్లాస్ డి.ధనరాజు, సభ్యులుగా ఎ .రాజేష్, యు. రాజ బాబు, భాగ్యలక్ష్మి, వి.కరుణాకర రావు,ఎం.దుర్గా ప్రసాద్, బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకట రమణ రావు, కార్యదర్శి పి. రమేష్ బాబు, పోలీస్ అధికారులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సగరలంతా ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర-ముసునూరు: సగరలంతా ఐక్యంగా వున్నప్పుడు ఏదైనా సాధించికోవచ్చునని విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి(దుర్గమ్మతల్లి) ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అన్నారు. ఆదివారం ముసునూరులోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సగరసంఘ మూల విరాట్ భగిరథ మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ కోండేటి విజయలక్ష్మి,తల్లిబోయిన సత్యనారాయణ, దేవినేని ధలరామ్, టి.రంగరావు,రెడ్డి రాంబాబు, గోపిరావ్, తాడిశెట్టి వీ రాంజినీయులు, సగరసంఘ నాయుకులు పాల్గొన్నారు.

మండువేసవిలో మంచు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెంరూరల్: నిప్పులు చెరిగే మండు వేసవిలో శీతాకాలాన్ని తలపిస్తూ ఆదివారం ఉదయం సుమారు ఉదయం 10 గంటల వరకు కురిసిన మంచు ప్రజలకు ఊరట కలిగించింది. వేసవికాలం అనగానే ఉక్కబోత, వేడి, వడగాల్పులతో ప్రతీ రోజు భయపడుతూ గడుపుతున్న రోజుల్లో ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితితో ప్రకృతిలో మార్పు కలిగింది. వేడి నుంచి ఉపశమనం పొందడానికి చల్లని గాలి కారు మబ్బులు వర్షం కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొంటుంది కానీ దానికి భిన్నంగా ఆదివారం ఉదయం మంచు కురిసింది గ్రామీణ ప్రాంతాల్లో సూర్య ప్రతాపానికి తట్టుకోలేక ఉదయం పూట రైతులు, కార్మికులు తమ పనులను పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలనే ఆలోచనతో ఉన్నవారికి ఆదివారం ఉదయం కురసిన దట్టమైన మంచు ఒక్కసారిగా ఉపశమనాన్ని కలిగించింది.

పిల్లల ప్రతిభను వెలికితీయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: చిన్నతనంలోనే పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని శిక్షణా తరగతుల నిర్వహణ రీసోర్స్ పర్సన్‌లు ఎం.ప్రభాకర్, జి.నరేష్, శిరీష దీపిక అన్నారు. గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల శిబిరంలో వీరు పాల్గొన్నారు. లింగపాలెం, ధర్మాజీగూడెంలలో జరుగుతున్న శిబిరాలలో వీరు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రంథాలయ నిర్వహణ అధికారులు లతీఫ్, వెంకటరమణలు బాధ్యతగా వీటిని నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఆదివారం చదరంగం, చిత్రలేఖనంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలని నిర్వాహకులు తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఉదయం గం.10 నుంచి 'స్పందన' యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం సోమవారం ఉదయం గం.10 నుంచి యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు.

మహిళలకు సన్మానం

విశాలాంధ్ర- భీమవరం టౌన్: మదర్స్ డే సందర్భంగా భీమవరంలోని బేతని చర్చిలో ఆదివారం పలువురు మహిళలకు సన్మాన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ యు పుష్పరాజ్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో అన్నిటికన్నా అమూల్యమైనది తల్లి ప్రేమేననిఅన్నారు. క్రైస్తవ నాయకులు పట్టా దేవరాజ్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో తల్లిని మించింది ఏది లేదని ప్రతి ఒక్కరు తల్లిని గౌరవించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 10 మంది వృద్ధ మహిళలకు చర్చి ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టా ఇందిరా, బి జ్ఞాన కుమారి,పి ఆలిస్,పి వనిత, ఇంకా కొంతమంది మహిళలు పాల్గొన్నారు.

లారీని ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కలిదిండి: ఆగి ఉన్న లారీని ఢీ కొన్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మణికుమార్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోరుకొల్లు గ్రామానికి చెందిన చాబత్తిన. ఏకేష్ (23) శనివారం ఉదయం ఏపీ 16 ఈ ఎం 1770 నెంబర్ గల మోటార్ సైకిల్ పై భీమవరం లో సౌండ్ సిస్టం పని చూసుకుని సుమారు రాత్రి 2. 30 నిమిషాలకు ఇంటికి తిరిగి వస్తుండగా గుర్వాయి పాలెం పెట్రోల్ బంక్ దగ్గరలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొనడంతో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సోదరుడు చాపత్తిన. రాజు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

ఘనంగా మాతృ దినోత్సవం

విశాలాంధ్ర-భీమవరం: శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ అమ్మ లేని జీవి లేదని, అమ్మ దైవ స్వరూపిణి అని,నవ మాసాలు మోసి, కని,పెంచి మన సంక్షేమం, భవిష్యత్‌కు బాటలు వేసేది తల్లి అని తెలిపారు. డి.రామ నాగేశ్వరరావు, చదువరుల సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగశాయి, కలిగొట్ల గోపాల శర్మ, గ్రంథాలయాధికారి యస్.వెంకటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-కలిదిండి: స్థానిక శ్రీ అభయ ఆంజనేయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు హనుమాన్ జయంతి మహోత్సవాలు ఘనం గా జరిగాయి.ఆదివారం శాసన సభ్యులు దూలం. నాగేశ్వరరావు ఉదయం కలిదిండి లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు హనుమాన్ జయంతి మహోత్సవం సందర్భంగా జరుగుతున్న అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. నీలపాల వెంకటేశ్వరరావు, పాము. రవికుమార్, ఊర. కళ్యాణి, మసిముక్కుల. వెంకటేశ్వరరావు, ఊర. శ్రీధర్, మారుబోయిన. విష్ణు, గొరిపర్తి. సుబ్బారావు దంపతులు, జిమ్మిరెడ్డి, గుడివాడ. ఫణికుమార్, యలవర్తి. సత్యనారాయణ, బోయిన. గోపాలకృష్ణ, గంగుల. వెంకటేశ్వరరావు, ఉమ్మడిశెట్టి. హనుమంతరావు, బోయిన. రామకృష్ణ, పేటేటి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు గ్రామస్తులు చాకిరి సోమరాజు,చాకిరి పెద సత్యనారాయణ తెలిపారు.ఈ నెల 6 వ తేదీన అదే గ్రామానికి చెందిన చవల నాగేశ్వరరావు అనే వ్యక్తి గుడిలో వున్న విగ్రహాలను దొంగిలించి తన ఇంటి దగ్గర పెట్టుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం శాస్త్రోక్తంగా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులంతా భక్తి శ్రద్దలతో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు చాకిరి చిన సత్యనారాయణ, ఆచంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావ యాత్ర



విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూరి చంద్రరావు ఆధ్వర్యంలో లోకేష్ యువగోళం పాదయాత్ర రేపటికి 100 రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో 400 రోజులు 4 వేల కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తూ టిడిపి ఏలూరు జిల్లా కార్యాలయం దగ్గర నుండి పాదయాత్రను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు గనిన సురేంద్రనాథ్ చౌదరి, కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు తావు నాగరాజు, ఏలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కోన మాణిక్యం, బలుసు సాయి, తారక్ రవికుమార్,చింతలపూడి నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు పల్లి శ్రీను,బీసీ స్టేట్ సాధికారిక సమితి సభ్యుడు షేక్ సుభాని,పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆశీస్సులు పొందాలి

విశాలాంధ్ర-నిడమర్రు: కనకదుర్గమ్మ ఆశీస్సులు పొందాలని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. ఆదివారం నిడమర్రు మండలం దేవరగోపవరం గ్రామంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్, జడ్పిటిసి సభ్యులు కోడే కాశీ, తుమ్మూరి కృష్ణ, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ సంకు సత్య కుమార్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.